# <u>ప్రచార డయరీ 19/04/2014</u>

**అరుణ్ జైట్లీ**

(రాజ్య సభ ప్రతిపక్ష నాయకులు)

**ప్రధాన మంత్రిగారి ప్రసంగాలా?**

ఇటీవల ప్రచురితమైన రెండు పుస్తకాలు సృష్టించిన వివాదానికి జవాబుగా గత పదేండ్లలో ప్రధాన మంత్రిగారు 1200 ప్రసంగాలు చేసారని ప్రధాన మంత్రి కార్యాలయం వివరణను ఇచ్చింది. ఈ వివరణ ద్వారా డాక్టర్ మన్మోహన్ సింగ్ మాట్లాడే ప్రధాని కాదనే వాదనను వ్యతిరేకించినట్టు అవుతుందని ప్రధాన మంత్రి కార్యాలయం ఆశించింది.

ప్రధాన మంత్రి దేశంయొక్క కీలక కార్యనిర్వాహకులు. ఆయన భారత ప్రజాసామ్యానికి ప్రతీక. ఆయన అభిప్రాయం దేశ విధానాన్ని రూపు దిద్దుతుంది. ఆయన నాయకత్వం కల్పిస్తారు. ప్రజలు పరిష్కారాల కోసం ఆయన వైపు చూస్తారు. ఒక ప్రధాన మంత్రి పట్టించుకోని విధంగా కొనసాగజాలరు. ఆయన ప్రజల్లో నమ్మకాన్ని ప్రేరేపించగలగాలి. ఆయన పరిష్కారాలు చూపే ప్రక్రియలో ధీమా ఉండాలి. ఆయన పాలకుల కూటమికి ఒక విస్తృత ప్రజాదరణ కలిగిన నాయకుడుగా వ్యవహరించాలి. ఆయన రాజకీయ, నైతిక మనోబలం కలిగి ఉండాలి.

ప్రధాని అనేవారు తమ ఆలోచనను సరిగ్గా చెప్పగలిగి ఉండాలి. ఆయనను ఎంతో శ్రద్ధగా వినగలిగేలా ఉండాలి. ఆయన ఒక నాయకునిలా వ్యవహరించాలి, ఒక చదవరిలా మాత్రమే కాదు. యు.ఎస్. అధ్యక్షులు బరాక్ ఒబామా గారు ఇండియా పర్యటించినప్పుడు పార్లమెంటు సెంట్రల్ హాలులో చేసిన దానితో సహా, చాలా ముఖ్యమైన ప్రసంగాలు చేసారు. ఆయన గౌరవార్థం రాష్ట్రపతి గారు నిర్వహించిన విందులో ఆయన ప్రసంగాల గ్రంధకర్తతో మాట్లాడే అవకాశం దక్కింది. ఆయన ప్రతి ప్రసంగాన్ని ఒక నిపుణుడు తయారు చేస్తారు, దానిని కొందరు అధికారులతో కూడిన బృందం, ఆ తరువాత అధ్యక్షులు కూడా చదివి దానిని ఆమోదిస్తారు. వాటిలో ఎక్కువ ప్రసంగాలను టెలిప్రాంప్టర్ ద్వారా చదవబడుతుంది. టెలిప్రాంప్టర్ కు పారదర్శకమైన స్క్రీన్ ఉంటుంది. ప్రేక్షకలలో ఉన్న మేము అది యదేశ్చగా చేసిన ప్రసంగముగా భావించాము. కానీ అధ్యక్షులు పార్లమెంటు సెంట్రల్ హాలులో కూడా రెండు టెలిప్రాంప్టర్ ల నుండి చదవడము జరిగినది. ఆయన ప్రసంగం లోని ఠీవి, పదసరళి చాలా హుందాగా ఉండినవి. భారత దేశములో ప్రధాన మంత్రి చదివే ప్రసంగాలను ప్రజలు వినడానికి సిద్ధముగా లేరు. వాటిని గుర్తు చేసుకొనే మాట్లాడేవారే లేరు. ప్రధాన మంత్రి కార్యాలయము ఈ విషయములో సబబుగానే

ఉన్నది. గణాంకాల ప్రకారం చూసినప్పటికీ ఆయన ప్రసంగమును ఎక్కువ మంది వినడములేదు. ప్రధాన మంత్రి మంచులో నడిచారు, కానీ ఆయన కాలిముద్రలు దానిపై నిలవలేదు.

## శ్రీ వద్ర గారు వాల్ స్ట్రీట్ జర్నల్ లోకి ఎక్కారు

శ్రీ రాబర్ట్ వద్ర గారికి అభినందనలు. ఆయన వాల్ స్ట్రీట్ జర్నల్ లోకి ఎక్కారు. వద్ర గారి వ్యాపార సరళిపై ఒక వ్యాపార పరిశోధకుడు ఒక నివేదికను తయారు చేయాల్సి వచ్చింది.

ఎటువంటి పెట్టుబడీ లేకుండా వ్యాపారాన్ని ప్రారంభించడం. పెట్టుబడులు అప్పులు, ముందస్తు చెల్లింపుల రూపములో రావడం అనేది రాజకీయ పెట్టుబడిగా భావించవచ్చు. ఆ అప్పులను ఉపయోగించి స్థలాలను మార్కెట్టు ధరలలో ఒక చిన్న భాగానికే కొనుగోలు చేయడం. చాలామంది సరైన పైకము లేకుండానే అమ్మడానికి సిద్ధపడడం, ప్రభుత్వం మద్దతుతో ఆస్తులను, భూములను పెద్దమొత్తములో కూడగట్టడం. వాటిలో కొంత ఆస్తులను అమ్మి మునుపటి అప్పును కట్టడం. ఎటువంటి నష్టమూ లేకుండా మిగిలినవన్నీ తమ ఆస్తులుగా మిగిలిపోతాయి. ఇప్పటివరకు ఈ వ్యాపార సరళి ఆశ్చర్యాన్ని కలిగించింది. ఇప్పుడు అవే చాలా తీవ్రమైన ప్రశ్నలకు దారితీస్తున్నాయి. వాల్ స్ట్రీట్ జర్నల్ ఆపని చేసింది.

## బిషేన్ బేడి అమ్రిత్సర్ పర్యటన

నా స్నేహితుడు బిషేన్ బేడి నిన్న అమ్రిత్సర్ లో ఉండెను. ఆయన ఈ పర్యటనలో చాలా తేడా ఉన్నది. భారత చరిత్రలో పూర్తీ మోసపూరిత ప్రభుత్వాన్ని ఇచ్చిన రాజకీయ పార్టీకి ప్రచారము చేయడానికి ఆయన వచ్చారు. అవినీతి నిరోధక చట్టం క్రింద నిందితుడైన ఒక అభ్యర్థికి ప్రచారం చేసేందుకు ఆయన వచ్చారు. బెషేన్ ఎప్పుడూ ఒక ఒక పోరాట వీరుడే, ఆ అంశం అన్యాయమైనది అయినప్పటికీ.

✵✵✵✵✵